రాగం : తాళం : గానం : అమృతవర్షిణి
రచన : బాలభాస్కర్ సంగీతం : కె. రామాచారి

# 194. స్వరమే

ప || స్వరమే నను పాడమని చిరుగాలి కోరుతోంది
శ్రుతిలో చిరు పాటలని సవరించు గొంతు అంది
పలికే ఒక కోయిలగా గమకాలు వేయమంది
యద చేసెడి ఈ లయేనా మధుమాస గీతమందీ
కవ్వించే హాయి పదాలదా వర్ణాలలోని పంపులదా
నవ్వించే పూల పెదాలదా వయ్యారమైన జావళిదా
నాలో కలసీ.. ప్రతీ క్షణం ఇలా ఎదో || స్వరమే ||
పమగమ పదని సాససాస స సరిగరిస నిరిసానిదాపప
గగగ రిరిరి ససస నినిని దనిసరి
గరిసనిదప మగమప దనిస

చ ||1 చిన్నారి వయసా నువ్వింత దుడుకైతే........
నిన్నాపతరమా అల్లేటి ప్రియ నీ రాగాలే
తువ్వాయి మనసా తుళ్ళింత పడి యెగసే.......
సిగ్గేదో పడుతూ తియ్యంగ పలికే గీతాలే
ఆలపించినా నాలో కలిగిన తేట తేనె పాట
కొండ కోనలా వాగు వంకలా ఒంపుసొంపు కులుకా
నీలి నింగినే తాకి ఎగసిన ఏడురంగులైనా
హావభావమే పంచమాలతో దైవతాన్ని కలిపే ఈ వేళా || స్వరమే ||
సాస సాస నిసరిగసా నిదపమ గాగ మాను పప మపదనిసా
సరిగమపమగరిస గరిసనిదనిప
పానిద పానిద పానిద పానిద పానిదస రిగస
గరిసాని ససస సనిదపదదద పదనిరిస

చ ||2 ఝుమ్మంటు పలికే సయ్యంటు ఒక భ్రమరం...
విప్పింది గళమే అచ్చంగ పలికే సంగీతం
రమ్మంటు పిలిచే సయ్యాట కిది సమయం...
నచ్చింది వలచే మెచ్చింది మనసే నా సొంతం
మేళవింపులా తాళ బతులలో పల్లవించనీయి
పూల తీగలా మేఘమాలలా ఊగనీయి మదినీ
హాయి హాయిగా ఆటనెమలిలా ఆడి పాడనీయి
లేత ఊహలే చందమామతో దాయిదాయి అని అంటోందోయ్ || స్వరమే ||